# సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

గ్రేటర్ హైదరాబాద్

మంగళవారం 28 మే 2024 పేజీలు 8


### రానున్న వర్షాకాలంలో ప్రమాదాలు తలెత్తకుండా

# జలమండలి ప్రణాళిక సిద్ధం





హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): వచ్చే వర్షాకాలంలో శక్తి వంచన లేకుండా పనిచేయాలని ఎండీ సుదర్శన్ రెడ్డి సూచించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో జల మండలి అధికారులతో సోమ వారం సమావేశం నిర్వ హించిన ఆయన.. వర్షా కాల ప్రణాళికను ప్రకటించారు. ఎండీ మాట్లాడుతూ.. మరో వారం రోజుల్లో వర్షాకాలం ప్రారం భమయ్యే నేపథ్యంలో.. డైరెక్టర్లు మొదలుకొని క్షేత్ర స్థాయి సిబ్బంది వరకు అంతా అప్ర మత్తంగా ఉండాలన్నారు.

మిగతా 3లో

- జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డి వెల్లడి
- రంగంలోకి ఈఆర్టీ, ఎస్పీటీ బృందాలు
- పరిస్థితుల పర్యవేక్షణకు సెంట్రల్ సేఫ్టీ ప్రొటోకాల్ సెల్
- క్షేత్ర స్థాయిలో మాన్ సూన్ మేనేజ్‌మెంట్ ప్లాన్
- ఏ రోజుకు ఆ రోజు నివేదిక తయారీ.. ఉన్నతాధికారులకు సమర్పణ
- జీహెచ్ఎంసీ పరిధిలో డీప్ మ్యాన్ హెూల్స్‌కి సేఫ్టీ గ్రిల్స్ బిగింపు
- డీప్ మ్యాన్ హెూళ్లకు ఎరుపు రంగు వేయాలని ఆదేశం

## ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా

### ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





దుందిగల్ మేజర్ న్యూస్ :తాను ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని, స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యను తన దృష్టికి తీసుకు వస్తే ఆ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో చర్చించి త్వరితగతిన సమస్యలను పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న పలు కాలనీలలోని వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్‌తో ఎంతో మంది పేదలకు లబ్ధి : ఎంఎల్ఏ సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్:నాగోల్ డివిజన్ పరిధిలోని జైపూరి కాలనీకు చెందిన అరవింద్ కుమార్ వెన్నుముక సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో వైద్యం చేయించుకుని స్తోమత వారి కుటుంబసభ్యులు ఎల్. బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ని కలిశారు.వెంటనే స్పం దించిన ఎంఎల్ఏ ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్య మంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయించా రు. వారికి 1,50,000 (ఒక లక్ష యాబై వేల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరి గింది.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ.పేదల ఆరోగ్య పరి రక్షణకు సీ.యం. సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధు నాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉం టుంది అని అన్నారు. కార్యక్రమంలో బాధితుని తల్లి ప్రసన్నరాణి,రాకేష్ ఠాగూర్ పాల్గొన్నారు.

# చిన్ననాటి దోస్తులు ... జల్సాల కోసం దొంగతనాలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :జల్సాల కోసం దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు పాత నేరస్తులను సుల్తాన్ బజార్ పోలిసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సోమవారం సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ లో ఏసీపీ శంకర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస చారి తో కలిసి వివరాలను వెల్లడించారు. జాంబాగ్ కి చెందిన లియాఖత్ హుస్సేన్ , చాదర్‌ఘాట్ కు చెందిన గౌస్ పాషా పాత నేరస్తులు. ఇద్దరూ చిన్ననాటి స్నేహితులు.ఈ క్రమంలో ఇద్దరు విలాసవంతమైన జీవితం గడిపేందుకు వాహనాలను దొంగలించేందుకు పథకం వేశారు. ఈ నెల 14న అర్ధరాత్రి ఇద్దరూ కలిసి అఫ్జల్ గంజ్ లోని ఎంజీబీఎస్ బస్టాండ్ వద్ద ప్లాటినా వాహనాన్ని దొంగలించి పారిపోయారు. అనంతరం కోఠిలోని మహిళా కళాశాల వద్ద ఉన్న బస్టాండ్‌కు చేరుకున్నారు.లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో భార్గవ్ అనే వ్యక్తి ఖమ్మంలో తన ఓటు హక్కును వినియోగించుకొని, బంజారాహిల్స్ లోని తన స్నేహితుడి ఇంటికి వెళ్లేందుకు కోఠిలో దిగి రాపిడో బుక్ చేసుకున్నాడు.బస్టాప్ వద్ద ఒంటరిగా వేచి ఉన్న అతనిని గమనించిన ఇద్దరు నిందితులు, అతని చేతిలో ఉన్న ఐ ఫోన్ లాక్కొని పారిపోయారు. అనంతరం ఆ ఫోన్ ను 10 వేలకు ఓ వ్యక్తికి విక్రయించి , డబ్బును సమానం పంచుకున్నారు.దీంతో బాధితుడు సుల్తాన్ బజార్ పోలీసులు ఆశ్రయించగా పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించి అరెస్టు చేశారు. వారి వద్ద నుండి నాలుగు వేల రూపాయల నగదు తో పాటు ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించారు. వీరు గతంలో చాదర్‌ఘాట్ , అఫ్జల్ గంజ్ , సుల్తాన్ బజార్, మీర్ చౌక్, బేగం బజార్తో సహా పలు పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలకు పాల్పడ్డారని పోలీసులు తెలిపారు.

సూర్య

మంగళవారం
28 మే 2024

## విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలి

▶▶ ప్రతి ఒక్కరికి విద్యను సమానంగా అందుబాటులో తేవాలి

▶▶ పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం ▶▶ యాచారం ఎంపీపీ కొప్పు సుకన్య భాష



యాచారం మేజర్ న్యూస్ (మే 26): భవిష్యత్తు కోసమే విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పు తీసుకురావాలని యాచారం ఎంపీపీ కొప్పు సుకన్య భాష అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతనతో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులతో, ఐకెపి తో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రవేట్ విద్యాసంస్థల కంటే ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందించాలని ఆమె కోరారు. అమ్మ ఆదర్శ పాఠశాలలుగా ఎంపికైన పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు ఆమె వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని సూచన చేశారు. రంగారెడ్డి జిల్లా లో విద్యాభివృద్ధిలో యాచారం మండలాన్ని మొదటి ర్యాంకు, తీసకురావాలని ఆమె కోరారు. విద్యార్థులకు విద్యలో నా వంతు సహకారం తప్పకుండా ఉంటుందని తెలియజేశారు. పేదింటి పిల్లలు చదువుకోవడమే తన లక్ష్యం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి. ఎంపీ ఓ ఉమారాణి. తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ కళాశాలలు ప్రారంభం నుంచే గెస్టు లెక్చరర్లని ఆటోరినివల్ చేయండి



ఆమనగల్లు మేజర్ న్యూస్( మే 27 )తెలంగాణ రాష్ట్రంలోని 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత 10 ఏండ్లుగా పనిచేస్తున్న 1654 మంది గెస్టు లెక్చరర్లని ఇంటర్ కళాశాలలు ప్రాంభం అయ్యే జూన్ 1వ తేది నుంచే వీధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వానికి, ఇంటర్ విద్య బోర్డు కమీషనర్ కు గెస్ట్ లెక్చరర్స్ రాష్ట్ర నేత సదానందం గౌడు విజ్ఞప్తి చేశారు. 1654 గెస్టు లెక్చరర్స్ ఇంటర్ విద్య భాగు కోసం అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గెస్ట్ లెక్చరర్స్ ని విధుల్లోకి తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలన్నారు. గత 10 సంవత్సరాల నుండి సమర్ధవంతంగా ప్రభుత్వ కాలేజీల బలోపేతానికి కృషి చేస్తున్న అతిథి అధ్యాపకుల్ని వెంటనే రెన్యువల్ చేసి విధుల్లోకి అలాగే డిస్టబ్ అయినా గెస్ట్ లెక్చరర్స్ కు హైకోర్టు తీర్పు ప్రకారం ఈ అకాడమిక్ ఇయర్ లో ఖచ్చితంగా విదుల్లోకి తీసుకోవాలని సదానందం గౌడు డిమాండ్ చేశారు.

### నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు : ఏవో అరుణ కుమారి



ఆమనగల్లు, మేజర్ న్యూస్( మే 27 ) మండలంలోని రైతులు విత్తనాల ఎంపికలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమనగల్ మండల వ్యవసాయ అధికారిని అరుణకుమారి సూచించారు. ఫర్టిలైజర్స్ షాపు యజమానులు రైతులకు నాణ్యమైన విత్తనాలను అమ్మాలని ఆమె సూచించారు నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.సోమవారం ఆమనగల్లు మండలంలోని కోనాపూర్, సీతారాం నగర్ తండా, చంద్రాయన్ పల్లి తండా. మూర్తుజాపల్లి, చెన్నంపల్లి గ్రామాలలో వ్యవసాయ శాఖ ద్వారా రైతు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఇందులో భాగంగా వ్యవసాయ అధికారి, విస్తరణాధికారులు గ్రామాలలో సందర్శించి రైతులకు రాబోయే వానాకాలంలో రైతులు పంటలు వేయటంలో తీసుకోవలసిన జాగ్రత్తలు విత్తన ఎంపికలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు విత్తనలభ్యత, విత్తనం కొనేటప్పుడు ఎటువంటి జాగ్రత్తలు చేపట్టాలి, వేసవి దుక్కుల వలన లాభాలు, పంట మార్పిడి తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రాణి, సాయిరాం శివతేజ, మీనాక్షి ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## సూర్య ఎఫెక్ట్

- అధిక ధరలకు పత్తి విత్తనాల విక్రయాలు అనే శీర్షికకు స్పందించిన డీఏవో గీతారెడ్డి

-ఫర్టిలైజర్ షాప్‌లలో ఆకస్మిక తనిఖీలు

-అధిక ధరలకు విత్తనాలు విక్రయిస్తే షాపులు సీజ్





శంకర్పల్లి మేజర్ న్యూస్( మే 27) ఈనెల ఆదివారం రోజున అధిక ధరలకు పత్తి విత్తనాల విక్రయం శీర్షికకు జిల్లా వ్యవసాయాధికారి గీతారెడ్డి స్పందించారు. సోమవారం రోజున శంకరపల్లి లోని పలు ఫర్టిలైజర్ షాప్ లలో మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అంతేకాకుండా మహాలింగాపురంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ షాపులలోనైనా సరే విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఒకవేళ ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే ఎక్కువ ధరలకు విత్తనాలు విక్రయిస్తే వారి షాపుల లైసెన్సులు రద్దు చేస్తామని అన్నారు. రైతులు తమకు ఏ షాప్ లో అయినా సరే పత్తి విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే తమకు సమాచారం ఇవ్వాలని, రైతులకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని అన్నారు. రైతులు లూస్ విత్తనాలు తీసుకోవద్దని, ప్యాకింగ్ విత్తనాలు పక్కాగా బిల్లులు తీసుకోవాలని అన్నారు. రైతులు పంట వచ్చేవరకు తమ బిల్లులను జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. మండల అధికారి సురేష్ బాబు మాట్లాడుతూ మండలంలో ఎక్కడ అధిక ధరలకు విత్తనాలు వికరిస్తే తమకు సమాచారం ఇవ్వాలని రైతులకు సూచించారు.

### అద్భుతమైన తరాన్ని సమాజానికి అందించడానికి విద్యే మూలం

శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి





ఆమనగల్ మేజర్ న్యూస్ (మే 27 )భరతీయుల సంస్కృతి సంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శమని ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ విటాయిపల్లి సమీపంలోని బిఎంఆర్ గార్డెన్లో సోమవారం సాయంత్రం శృతిలయ కల్చరల్ అకాడమీ వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 35 రోజుల పాటు నిర్వహించిన వేసవి సంగీత నృత్య శిబిరాల ముగింపు సమావేశం నిర్వహించారు. శృతిల కల్చర్ అకాడమీ చైర్మన్ దార్ల చిత్తరంజన్ దాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి చిన్న జీయర్ స్వామి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ,మాజీ ఎంపీ డాక్టర్ మల్లురవి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జి .జైపాల్ యాదవ్, జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, వందేమాతరం ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎడ్మ మాధవరెడ్డి ,జిల్లా అధ్యక్షుడు బట్టు నర్సిరెడ్డి ,ప్రముఖ సంఘ సేవకుడు పాపిశెట్టి రాము, జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్, ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. శిక్షణ పొందిన విద్యార్థులకు ఈ సందర్భంగా చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు అందరిని అలరించాయి. విద్యార్థులు ఏకాగ్రతతో ముందుకు సాగి ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఈ సందర్భంగా చిన్న జీయర్ స్వామి పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని దేశంలో ఉన్నతంగా రాణించిన వారంతా ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారేనని తెలిపారు. చదువుతూనే సంస్కారం, జ్ఞానం సిద్ధిస్తుందని తద్వారా సమాజంలో గౌరవం లభిస్తుందని చిన్న జీయర్ స్వామి పేర్కొన్నారు. విద్య, వైద్యం ,సంస్కృతి పరంగా భారతదేశ ఎంతో అభివృద్ధి చెందిందని అందుకే ప్రపంచంలోని అన్ని దేశాలు భారత్ ను గౌరవిస్తాయని స్వామీజీ తెలిపారు. తమ ఆశ్రమంలోని అందులో సైతం ప్రపంచంలో పోటీ పడుతున్నారని, అది భారత్ గొప్పతనం అన్నారు. ఈనెల 30న ములుగురులో 150 జంటలకు ప్రాచీన సంస్కార పద్ధతిలో సామూహిక వివాహాలు చేస్తున్నామని ఈ సందర్భంగా 25 వేల మందికి ఉచిత భోజన వసతి కల్పిస్తున్నట్లు చిన్న జీయర్ స్వామి చెప్పారు. తల్లిదండ్రులు దైవంతో సమానంగా పిల్లలు భావించాలన్నారు. ప్రత్యేక వేసవిలో విద్యార్థులకు సంగీత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న చిత్తరంజన్ ఈ సందర్భంగా చిన్న జీయర్ స్వామి అభినందించారు. మల్లు రవి కసిరెడ్డి నారాయణరెడ్డి జైపాల్ యాదవ్ మాట్లాడుతూ సన్మార్గంతో ముందుకు సాగే వారు జీవితంలో అద్భు తంగా రాణిస్తారు అన్నారు. విద్యతోనే వినయం సంస్కారం లభిస్తుందని వారూ పేర్కొన్నారు.

## 45శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీని ప్రకటించాలి

★ బీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం



మంచాల, మేజర్ న్యూస్ (మే 27) : ఉద్యోగులకు 45శాతం ఫిట్‌మెంట్‌తో పీ ఆర్సీని ప్రకటించాలని బీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం కోరింది. బీటీఎఫ్ ఉపా. ద్యాయ ప్రతినిధి బృందం సోమవారం బీఆర్కే భవన్‌లో కమిటీ చైర్మెన్ ఎన్ శివ శంకర్, సభ్యుడు రామయ్యతో భేటీ అయ్యింది. బీటీఎఫ్ రాష్ట్ర అద్యక్షులు ఎన్ యాదగిరి, ఉపాద్యక్షులు జి. యాదయ్య ఆధ్వర్యంలో పలు అంశాలను పీఆర్సీ కమిటీ ఎదుట ప్రస్తావించారు. సీపీఎస్‌ను రద్దు చేయాలన్నారు. మహిళా ఉద్యోగ, ఉపాద్యాయులకు చైల్డ్ కేర్ లీవ్ ను 2 సంవత్సరాలు పొడిగించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రత్యేక గృహ రుణాలు సబ్సిడీతో ఇవ్వాలన్నారు. గ్రామీణ ప్రాంత ఉపాధ్యాయులకు ప్రత్యేక రూరల్ అలవెన్స్‌ను ప్రకటించాలన్నారు. ఎల్టీసీని పునరుద్ధరించి ఒక నెల జీత భత్యాలు ముందస్తుగానే ఇవ్వాలని కోరారు. ఈ బేటీలో జిల్లా అద్యక్షులు ఎన్ దామోదర్, రాష్ట్ర మీడియా కన్వీనర్ కె. శ్రీకాంత్, ఆదిలాబాద్ జిల్లా అద్యక్షులు కె విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌కు గురై మహిళ మృతి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 27):విద్యుత్ కరెంట్ షాక్ కు గురై మహిళ మృతిచెందిన ఘటన పహాడీషరీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన హస్సన్ అన్సారి ఒక సంవత్సరం క్రితం జీవనోపాధి కోసం తన కుటుంబంతో కలిసి జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీకి వచ్చి కేరింగ్ బ్యాగ్ ప్లాస్టిక్ కంపెనీలో కూలీగా పనిచేస్తున్నాడు. అతని యజమాని శ్రీరామ కాలనీలో అమన్ బ్యాటరీ కంపెనీ పేరుతో మరొక కంపెనీని కలిగి ఉన్నాడు. అతని భార్య ఇద్దరు పిల్లలతో హసన్ అన్సారి అమన్ బ్యాటరీ కంపెనీ మొదటి అంతస్తులో ఒక గదిలో ఉంటున్నారు. ఈనెల 26న సుమారు 11: గంటల సమయంలో అన్సారి గదిలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.అతని భార్య నేహా ఖాతున్(27) గది నుండి బయటకు వచ్చి గ్రౌండ్ ఫ్లోర్ కు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. గ్రౌండ్ ఫ్లోర్ కు వెళ్లే తలుపు తాళం వేసి ఉండడంతో అతని భార్య తలుపు పక్కనే ఉన్న కిటికీ నుంచి ఇనుప రాడ్ తో తాళం తీసేందుకు ప్రయత్నించింది. ఇంతలో ఇనుప రాడ్ విద్యుత్ కరెంటు వైర్లకు తగిలి అతని భార్య నేహా ఖాతూన్ కరెంట్ షాక్ తగిలి కింద పడిపోయింది. వెంటనే ఆమెను కాటేదాన్ లోని జైదేవ్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించి,ఉస్మానియ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న అతని భార్య 27న ఉదయం 3:గంటలకు చనిపోయిందని వైద్యులు ప్రకటించారు. కాబట్టి చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని హసన్ అన్సారి పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సెల్‌ఫోన్ కేసులను ఛేదించిన పట్నం పోలీసులు



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (మే 27): సెల్ఫోన్ కేసులను చేదించిన సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగలించబడిన, పోగొట్టుకున్న సెల్ఫోన్ లపై బాధితుల ఫిర్యాదు చెయ్యగా అట్టి సెల్ ఫోన్ల యొక్క ఐఎంఇఐ లను సిఇఐఆర్ అప్లికేషన్ లో ఎంట్రీ చేసి దర్యాప్తు చేసి మొత్తం 18 విలువగల స్మార్ట్ ఫోన్ లను మన రాష్ట్రం తో పాటు ఆంధ్రప్రదేశ్, కేరళ కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి కొరియర్ ద్వారా తెప్పించి రికవరీ చేశారు. ఈ 18 సెల్ఫోన్ల విలువ సుమారు 5 లక్షలు ఉంటుందని తెలిపారు. అనంతరం ఏసిపి కె పీటర్ వాట్సాల రాజు ఆధ్వర్యంలో 18 సెల్ ఫోన్ లను బాధితులకు అందజేశారు. అతి తక్కువ కాలంలో ముమ్మరంగా విచారణ జరిపి సెల్ ఫోన్ లను చేదించిన క్రైమ్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, కానిస్టేబుల్ బాబు రావు, శ్రీలత, నవనీత లను ఏసిపి అభినందించారు.

## మిల్క్‌షేక్‌ల కోసం రిటార్ట్ అల్యూమినియం క్యాన్‌లను పరిచయం చేసిన బాల్ కార్పొరేషన్, కావిన్‌కేర్

### - డైరీ ప్యాకేజింగ్లో విప్లవాత్మక మార్పు




హైదరాబాద్, మేజర్ న్యూస్: మిల్క్‌షేక్‌ల ప్యాకేజింగ్ కోసం ప్యాకేజింగ్‌లో గ్లోబల్ లీడర్ బాల్ కార్పొరేషన్, పాడి పరిశ్రమలో అగ్రగామి కావిన్‌కేర్ చేతులు కలిపాయి. ఈ భాగస్వామ్యంతో ప్రసిద్ధ మిల్క్‌షేక్‌ల కోసం రిటార్ట్ టూ-పీస్ అల్యూమినియం క్యాన్‌లను పరిచయం చేస్తున్నారు. దీంతో డెయిరీ ప్యాకేజింగ్‌లో విప్లవాత్మక మార్పులకు పునాది వేసినట్టే.ఈ సందర్భంగా బాల్ బెవరేజ్ ప్యాకేజింగ్ (ఆసియా) కమర్షియల్ డైరెక్టర్ మనీష్ జోషి మాట్లాడుతూ డైరీ ఉత్పత్తులు భారతదేశంలో అంతర్భాగంగా ఉన్నాయన్నారు. 2028 నాటికి 4.1 శాతం సీఏజీఆర్ పెరుగుతాయని అంచనా ఉందన్నారు. మా దృష్టి అంతా సిద్ధంగా ఉన్న డ్రింక్ విభాగంపైనే ఉందని తెలిపారు. ఇది ప్రత్యేకమైన ఫ్లేవర్స్, ఆఫర్స్ తో వేగంగా వృద్ధి చెందుతుందన్నారు. డెయిరీ మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పెట్టుబడి పెట్టామన్నారు. ఈ పెట్టుబడితో మరింత వేగంగా విస్తరించనుందన్నారు. అల్యూమినియం క్యాన్‌లలో అనేక రకాల పాల ఉత్పత్తులను ప్యాక్ చేయడానికి అవకాశం ఉందన్నారు. ఈ ప్యాకేజింగ్ పాల ఉత్పత్తుల రుచి, పోషకాలు, తాజాదనాన్ని కాపాడతాయని పేర్కొన్నారు. ఈ డబ్బాలు వినియోగదారుల జీవనశైలికి సరిగ్గా సరిపోతాయని తెలిపారు.ఈ సందర్భంగా కావిన్‌కేర్ బెవరేజెస్ విభాగం బిజినెస్ హెడ్ మల్లికేశ్వరన్ కేజీ మాట్లాడుతూ ఈ వ్యూహాత్మక సహకారం ఎంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు. అల్యూమినియం క్యాన్‌ల వైపు మా ప్రయాణం అత్యుత్తమ, నాణ్యమైన ఉత్పత్తులను అందించడంలో మా నిబద్ధతను తెలియజేస్తుందని తెలిపారు. ఈ ప్యాకేజింగ్‌లో విభిన్నమైన మిల్క్‌షేక్ రుచులు అయిన బాదం, గుల్‌ఖండ్, రాజ్‌బోగ్, రబ్రీలను అందిస్తున్నామని తెలిపారు. టూ-పీస్ అల్యూమినియం డబ్బాలు ప్యాకేజింగ్ అప్లికేషన్‌లకు అత్యంత ప్రయోజనకరంగా ఉంటాయన్నారు. తేలికగా ఉండటంతో రవాణా ఖర్చులు తగ్గుతాయన్నారు. ఈ డబ్బాలు కాంతి, ఆక్సిజన్ నుంచి రక్షణ ఇస్తాయన్నారు.

## డిస్నీ+ హాట్‌స్టార్‌లో 'ది లెజెండ్ ఆఫ్ హనుమాన్' సీజన్ 4, హనుమాన్, కుంభకరణ్ శక్తిని ఆవిష్కరిస్తూ ట్రైలర్

### - జూన్ 5వ తేదీ నుంచి ప్రారంభం




సోమాజిగూడ/మేజర్ న్యూస్: సంకట్ తే హనుమాన్ ఛూడవయే! డిస్నీం హాట్‌స్టార్‌లో ది లెజెండ్ ఆఫ్ హనుమాన్, సరికొత్త సీజన్‌లో శక్తివంతమైన టైటాన్స్‌తో తలప డేం దుకు సిద్ధంగా ఉండండి. కొత్త సీజన్ కుంభకరణ్ భయంకరమైన శక్తిని, ఇంద్రజీత్ ఘోరమైన పథకాలను అహి రావాన్ చీకటి ప్రణాళికలను విప్పి చూపుతుంది, అయితే హనుమంతుడు తన శక్తివంతమైన వానర సేనను మునుపెన్నడూ లేని విధంగా యుద్ధానికి శక్తివంతం చేస్తాడు. గ్రాఫిక్ ఇండియా శరద్ దేవరాజన్, జీవన్ జే. కాంగ్ సృజనాత్మకతతో రూపొందించిన ఈ థ్రిల్లింగ్ కొత్త అధ్యాయం, శరద్ కేల్కర్ రావణుడిగా, దమన్ సింగ్ హనుమంతునిగా ఇతరులతో పాటు శక్తివంతమైన గాత్రాన్ని కలిగి ఉంది. ఎపిక్ సాగా డిస్నీం హాట్‌స్టార్ స్ట్రీమింగ్ జూన్ 5 నుండి ప్రతి వారం కొత్త ఎపిసోడ్‌తో కొనసాగుతుంది!శరద్ దేవరాజన్, సహ వ్యవస్థాపకుడు, సీఈవో గ్రాఫిక్ ఇండియా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ది లెజెండ్ ఆఫ్ హనుమాన్ కొత్త సీజన్ సృష్టికర్త, కార్యనిర్వాహక నిర్మాత, తన ఆలోచనలను పంచుకున్నారు.. "అసలు భారతీయ యానిమేషన్ సరిహద్దులను దాటి గ్రాఫిక్ ఇండియా వెనుక ఉన్న అభిరుచి చోదక శక్తి.. ది లెజెండ్ ఆఫ్ హనుమాన్ ప్రతి సీజన్‌తో, మేము యానిమేషన్ సరిహద్దులను నెట్టడానికి మాత్రమే కాకుండా, ఈ కథను కాలానుగుణంగా చేసే ఆధ్యాత్మిక సత్యాలను లోతుగా పరిశోధించడానికి కూడా ప్రయత్నిస్తాం. ఈ సీజన్‌లో, హనుమంతుడు భారీ కుంభకరణ్ తో సహా లంకలోని శక్తివంతమైన యోధులతో తలపడుతున్నందున, మేము కర్తవ్యం, త్యాగం, అచంచలమైన భక్తి, శక్తి లోతైన ఇతివృత్తాలను ప్రదర్శిస్తాం. దృశ్యమానంగా భూమిని కదిలించే యుద్ధాలు మానవ స్థితి సారాంశం గురించి మాట్లాడే శక్తివంతమైన కథనానికి నేపథ్యంగా పనిచేస్తాయి. హనుమంతుని ప్రయాణం ద్వారా, నిజమైన బలం భౌతిక శక్తిలో లేదని, మన విశ్వాసాలలో స్థిరంగా నిలబడే ధైర్యం మన చుట్టూ ఉన్న వారి పట్ల కరుణలో ఉందని మనకు గుర్తు చేస్తున్నారు. భారతదేశం ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను ఈ తదుపరి పరివర్తన అధ్యాయాన్ని ప్రారంభించమని, హనుమంతుని ఉదాహరణతో ప్రేరణ పొందాలని మరియు ప్రత్యేకంగా డిస్నీం హాట్‌స్టార్ లో మనందరిలో ప్రతిధ్వనించే దైవిక జ్ఞానాన్ని అనుభూతి చెందాలని ఆహ్వానిస్తున్నాం' అన్నారు.

### రానున్న వర్షాకాలంలో ప్రమాదాలు తలెత్తకుండా

# జలమండలి ప్రణాళిక సిద్ధం






**మొదటిపేజీ తరువాయి...** తాగునీటి సరఫరా, మురుగు నీటి నిర్వహణపైన దృష్టి సారించాలని తెలిపారు. ఈ సమయంలో కలుషిత నీరు సరఫరా కాకుండా అందులో తగిన మోతాదులో క్లోరిన్ ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. సీవరేజి ఓవర్ ఫ్లో ను సీరియస్ గా తీసుకుని ఎక్కడా సమస్యలు తలెత్తకుండా చూడాలని చెప్పారు. వివిధ అంశాలపై వచ్చే ఫిర్యాదుల్ని అరగంటలో పరిష్కరించాలన్నారు. సీవరేజీ ఓవర్ ఫ్లో తో పాటు కలుషిత నీటి సరఫరా వంటి వాటిపై వచ్చే ఫిర్యాదులను.. అరగంటలో పరిష్కరించాలని ఆదేశించారు. వాటర్ హాట్ స్పాట్లు గుర్తించి ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. మ్యాన్ హెూల్స్ కు సేఫ్టీ గ్రిల్స్ బిగింపు, ప్రమాదకర మ్యాన్ హెూల్స్ వద్ద రెడ్ ఫ్లాగ్స్, సూచిక బోర్డులు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని వివరించారు. వర్షాకాలంలో కలుషిత నీటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి పొల్యూషన్ ఐడెంటిఫికేషన్ యంత్రాలను సమర్థంగా ఉపయోగించుకోవాలని ఎండీ సూచించారు

జలమండలి, జీహెచ్ఎంసీ 120 వాటర్ లాగింగ్ పాయింట్లను నిత్యం పర్యవేక్షించాలని ఎండీ తెలిపారు. మ్యాన్ హెూళ్ల నుంచి తీసిన వ్యర్థాలను (సిల్ట్) ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. మంచి నీటి పైపు లైను నాలా క్రాసింగ్ వద్ద చెత్త చేరకుండా సంబంధిత అధికారులు జాగ్రత్త వహించాలని సూచించారు. ముంపునకు గురైన మ్యాన్హోళ్ల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. రహదారుల మీద ఉన్న మ్యాన్ హెూళ్లకి.. ఎరుపు రంగు వేయాలని ఎండీ ఆదేశించారు. డీప్ మ్యాన్ హెూళ్ల దగ్గర సీవరేజి సూపర్వైజర్లు ఉండేలా చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది తప్పనిసరిగా రక్షణ పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. బోర్డు సిబ్బంది అంతా.. ఈ సీజన్ లో విమర్శలకు తావు లేకుండా పనిచేయాలని సూచించారు.

సమన్వయంతో పనిచేయాలి:లి

జీహెచ్ఎంసీ, పోలీస్ శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు. నగర ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ మ్యాన్ హెూళ్ల మూతలను తెరవకూడదని ఎండీ విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా మ్యాన్ హెూల్ మూత ధ్వంసమైనా, తెరిచి ఉంచినట్లు గమనించినా.. జలమండలి కస్టమర్ కేర్ నంబరు 155313 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

మ్యాన్ హెూళ్లపై సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు:లి

జీహెచ్ఎంసీ పరిధిలో 5,767 కిలో మీటర్ల సీవరేజ్ నెట్ వర్క్ ఉండగా.. శివారు మున్సిపాలిటీ ల పరిధిలో 4,200 కిలో మీటర్లు ఉంది. జీహెచ్ఎంసీ, శివారు మున్సిపాలిటీల పరిధిలో దాదాపు 6,34,919 మ్యాన్ హెూళ్లు ఉండగా, అందులో డీప్ మ్యాన్ హెూల్స్ 63,221 ఉన్నాయి. వీటిలో జీహెచ్ఎంసీ పరిధిలో 26,798, శివారు మున్సిపాలిటీల పరిధిలో 36,423 ఉన్నాయి. కాగా.. జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న దాదాపు అన్ని డీప్ మ్యాన్ హెూల్స్ కి ఇప్పటికే సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు చేశారు. శివారు మున్సిపాలిటీల పరిధిలో ఉన్న వాటికి గ్రిల్స్ బిగింపు పనులు ఊపందుకున్నాయి.

ఈ సమావేశంలో ఆపరేషన్స్ డైరెక్టర్-1 అజ్మీరా కృష్ణ, రెవెన్యూ డెరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, ఆపరేషన్స్ డైరెక్టర్-2 స్వామి, సీజీఎంలు, జీఎంలు, డీజీఎంలు, మేనేజర్లు పాల్గొన్నారు.

జలమండలి ప్రత్యేక కార్యాచరణ:

జలమండలికి తాము సేవలు అందిస్తున్న వినియోగదారులతో పాటు.. పని చేస్తున్న సిబ్బంది భద్రత కూడా ముఖ్యమే. అందుకే వర్షాకాలంలో వారి సేఫ్టీకి తగిన చర్యలు తీసుకుటుంది. ఈ సీజన్ కోసం ప్రత్యేక ప్రణాళికల ద్వారా సేవలు అందిస్తుంది. ఈ మాన్ సూన్ లో జలమండలి తీసుకునే చర్యలు

సెంట్రల్ సేఫ్టీ ప్రొటోకాల్ సెల్ (సీఎస్ పీఎస్):

మాన్ సూన్ పనుల పర్యవేక్షణకు జలమండలి 2022లో ప్రత్యేకంగా "సెంట్రల్ సేఫ్టీ ప్రొటోకాల్ సెల్ " ఏర్పాటు చేసింది. ఆరుగురు సభ్యులతో కూడిన ఈ సెల్.. చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ ఆధ్వర్యంలో పనిచేస్తుంది. ఆయన దీనికి చీఫ్ సేఫ్టీ ప్రొటోకాల్ ఆఫీసర్ గా వ్యవహరిస్తారు. ఇందులో పెట్రోలింగ్ వాహనం, ఒక కానిస్టేబుల్, ఇద్దరు హెూం గార్డులతో పాటు కమ్యూనికేషన్ సామగ్రి ఉంటుంది. ఈ సెల్ క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి వచ్చే రోజువారీ ఫిర్యాదులపై ఆడిట్, రిపోర్టుల పర్యవేక్షణ, పని ప్రాంతాల్లో భద్రతా చర్యలు పాటించేలా చూస్తుంది.

ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (ఈఆర్టీ):లి

ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్.. వర్షాకాలంలో కీలకంగా వ్యవహరిస్తుంది. విపత్కర సమయాల్లో ఈ బృందం సహాయక చర్యలు అందిస్తుంది. అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు అక్కడికి చేరుకుని రక్షణ చర్యలు చేపడుతుంది. ఇది జీహెచ్ఎంసీ డిజాస్టర్ మేనేజ్ మెంట్ టీమ్ తో కలిసి సమన్వయం చేసుకుని పనిచేస్తుంది.

సేఫ్టీ ప్రొటోకాల్ టీమ్ (ఎస్పీటీ):లి

ఇది జలమండలికి సంబంధించి ప్రత్యేక భద్రతా బృందం. వివిధ పని ప్రదేశాల్లో భద్రతా చర్యలు పాటిస్తున్నారా లేదా అనేది పరిశీలిస్తుంది. అన్ని ఓ అండ్ ఎం సైట్లలో తనిఖీలు నిర్వహించి భద్రతా నియమాలు పాటించేలా చర్యలు తీసుకుంటారు. పని జరిగే ప్రదేశాల్లో సూచికలు ఏర్పాటు మొదలు.. జియో ట్యాగింగ్ వరకు పనులు చేస్తారు. డివిజన్ కు ఒక బృందాన్ని కేటాయించారు.

మాన్ సూన్ మేనేజ్ మెంట్ ప్లాన్ - డైలి సిచువేషన్ రిపోర్ట్:లి

జీహెచ్ఎంసీ ద్వారా గుర్తించిన వాట్ లాగింగ్ పాయింట్స్, మ్యాన్ హెూల్స్ తదితర అంశాలతో క్షేత్రస్థాయిలో మేనజర్లు ఈ మాన్ సూన్ మేనేజ్ మెంట్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలి. రోజూ వారి పరిధిలో పర్యటించి డైలీ సిచువేషన్ రిపోర్ట్ (డీఎస్ఆర్) తయారు చేసి ఉన్నతాధికారులకు పంపించాలి. అలాగే వాటర్ లాగింగ్ పాయింట్ దగ్గర ఒక వ్యక్తిని నియమించి.. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. సీజీఎం స్థాయిలో ఒక వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి.. ఎప్పటికప్పుడు ఎంఎంపీ-డీఎస్ఆర్ కు సంబంధించి సమాచారం అందులో పంచుకోవాలి.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : చెట్ల కొమ్మలను కత్తిరించడం, వివిధ నిర్వహణ పనుల కారణంగా నేడు ఉదయం 11 గంటల నుండి 12:30 గంటల వరకు 33/11కేవీ ఆలీప్ ఎస్-ఎస్ నుండి వెలువడుతున్న 11కేవీ జగన్ స్టూడియో ఫీడర్ లో ఎన్నారై కాలనీ, విష్ణుప్రియ నగర్, జగన్ స్టూడియో ప్రాంతంలో విద్యుత్ సరఫరా ఉండదని, ఇందుకు ప్రజలు సహకరించాలని ప్రగతి నగర్ ఏఈ డి. సమ్మయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

### రాబోయే వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

#### జిల్లా అధికారులకు కలెక్టర్ శశాంక ఆదేశం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మే 27) : త్వరలో ప్రారంభం కానున్న వర్షాకాలం నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బం దులు రాకుండా మరింత అప్ర మత్తంగా ఉండాలని జిల్లాకు చెందిన వివిధ శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ కె.శశాంక ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల విషయంలో ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సోమవారం నాడు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశం

NOTICE
**IN THE COURT OF THE HON'BLE VII ADDITIONAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT HAYATHNAGAR**
O.S.NO: 354 OF 2024
Between:
1). Smt. Bala Tripura Sundari Nemani W/o. Nemani Siva Sankara Prasad D/o. Late Sistla Bhavani Somayajulu Age 56 years, Occ : Housewife, R/o. H.No.12-13-705/17, Flat No.304, SS Heights, Nagarjuna Nagar, Tarnaka Secunderabad, Telangana - 500 017. 2). Mr. Sistla Somasundara Ramakant S/o. Late Sistla Bhavani Somayajulu Age 55 years, Occ : Private Employee R/o. Flat No.101, Block A, Raheja Vistas IDA Nacharam, Ranga Reddy, Telangana - 500 076. 3). Smt. Bhavani Kolluru W/o. Ravi Kolluru D/o. Late Sistla Bhavani Somayajulu Age 46 years, Occ : Housewife R/o. Flat No.42080, Janapriya Utopia, Attapur, Ranga Reddy, Telangana - 500 048. 4).Smt. Sistla Sai W/o. Appala Rama Surya Narayana D/o. Late Sistla Bhavani Somayajulu Age 44 years, Occ : Private Employee R/o. 3333, Jackrabbit CT Folsom CA 95630, United States of America ....Plaintiffs
A N D
1).The Tahsildhar Hayathnagar Mandal having office at Hayathnagar,
2). All Concerned …Defendants
To,
All Concerned …Defendant No.2
That the above named plaintiffs have filed a suit for declaration for declaring them as legal heirs and owners of the suit schedule property left by their mother Late Sistla Arundhati who died intestate on 26-07-2021, being their legal heirs and the said suit is posted for appearance on 10-06-2024 at 10.30 a.m. If any person/persons have any objections or interest in the subject matter are hereby directed to appear before the said Honourable court on the said date and time either by person or through counsel failing which the matter will be decided in your absence as per law.
SCHEDULE OF PROPERTY
All that the open plot no.794, admeasuring 289 sq.yds, equivalent to 242 sq.mtrs., forming part of S.No.201 (Part) old, New No.201/3, at Sahebnagar Kalan village and Panchayath, Hayathnagar, Ranga Reddy District and bounded by : -North : Road 40' wide South : Plot No.785 East : Plot No.795 West : Plot No.793
(BY THE ORDER OF THE COURT)
**N. Bhujanga Rao ,** Advocate
Flat No.101, Padmavathi Towers
Street No.19, Tarnaka
Secunderabad - 17

## తెలుగు రాష్ట్రాల్లో తలసేమియా చికిత్సలకు సమగ్ర క్లినిక్, కామినేని ఆస్పత్రిలో ఏర్పాటు

**- జాతకాలతో పాటే తలసేమియా పరీక్షలూ చేయించాలి - హెమటాలజీ విభాగం డైరెక్టర్ డాక్టర్ సచిన్ జాదవ్ సూచన**






హైదరాబాద్,మేజర్ న్యూస్: థలసేమియా.. అత్యంత ప్రమాదకరమైన జన్యుసమస్య. మన రక్తంలోని ఎర్ర రక్త కణాలకు సంబంధించిన వ్యాధి ఇది. ఇది ప్రధానంగా రెండు రకాలుగా ఉంటుంది. థలసేమియా క్యారియర్ (మైనర్), థలసేమియా పేషెంట్ (మేజర్). తల్లిదండ్రుల నుంచే పిల్లలకు సంక్రమించే ఈ వ్యాధిలో విపరీతమైన అలసట, నీరసం, చర్మం పాలిపోవడం, ముఖం ఆకారంలో మార్పులు, ఎదుగుదల లేకపోవడం, పొట్ట వాపు, మూత్రం ముదురు రంగులో రావడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. తల్లిదండ్రులు ఇద్దరికీ థలసేమియా మైనర్ ఉంటే వారికి పుట్టే పిల్లలం దరికీ థలసేమియా మేజర్ వచ్చే ప్రమాదం ఉంటుంది. ఇలాంటి ప్రమాదకరమైన వ్యాధి గురించిన అవగాహన, జన్యు కౌన్సెలింగ్, చికిత్సలు అన్నీ అందించే సమగ్ర క్లినిక్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల్లో ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రిలో ఏర్పాటు చేస్తున్నారు. ఆస్పత్రికి చెందిన హెమటాలజీ, బోన్మారో ట్రాన్స్ప్లాంటేషన్ విభాగాధిపతి, ఇంటర్నేషనల్ హెమటాలజీ కన్సార్షియం ఛైర్మన్ డాక్టర్ సచిన్ జాదవ్ ఇందుకు సంబంధించిన పలు అంశాలను వివరించారు.

థలసేమియాను ముందుగానే గుర్తించగలం. పెళ్లికి ముందు మన దేశంలో జాతకాలు చూపించే అలవాటు చాలామందికి ఉంటుంది. నిజానికి దాంతోపాటే కాబోయే వధూవరులిద్దరికీ థలసేమియా పరీక్షలు కూడా చేయించాలి. ఒకవేళ ఇద్దరిలో ఒకరు గానీ, ఇద్దరూ గానీ థలసేమియా క్యారియర్లు అయితే ముందుగానే జన్యు కౌన్సెలింగ్ తీసుకోవడం చాలా ముఖ్యం. దానివల్ల భవిష్యత్తులో పుట్టే పిల్లలకు ఇబ్బందులు రాకుండా ఉంటాయి. ఒకవేళ ఆ దశలో పరీక్షలు చేయించకపోయినా, గర్భం దాల్చినప్పుడైనా చేయాలి. భార్యకు థలసేమియా మైనర్ ఉందని తెలిస్తే అప్పుడు భర్తనూ పరీక్షించాలి. ఇద్దరికీ ఉంటే 15-16 వారాల సమయంలో పిండానికి కూడా పరీక్షలు చేస్తాము. ఒకవేళ పుట్టే బిడ్డకు థలసేమియా మేజర్ ఉంటుందని తెలిస్తే, ఆ సమయంలోనే తల్లిదండ్రుల ఇష్టాన్ని బట్టి గర్భస్రావం చేయించుకోవచ్చు. బిడ్డ పుట్టిన తర్వాత 5-6 నెలల వరకు ఎలాంటి సమస్య ఉండదు. ఆ తర్వాత హెమోగ్లోబిన్ 4-5 గ్రాములకు పడిపోతుంది. అప్పుడు పిల్లల వైద్యనిపుణుల వద్దకు తీసుకెళ్తే పరీక్షించి రక్తం ఎక్కిస్తారు. వ్యాధి తీవ్రతను బట్టి నెలకు ఒకటి నుంచి రెండుసార్లు ఇలా రక్తం ఎక్కించాల్సి ఉంటుంది. కానీ పదే పదే రక్తం ఎక్కిస్తే శరీరంలో ఐరన్ స్థాయి ఎక్కువైపోయి గుండె, కాలేయం, క్లోమం దెబ్బతింటాయి. ఐరన్ తగు స్థాయిలోనే ఉండేందుకు మందులు వాడాలి. సమీప బంధువులకు హెచ్ఎల్ఏ పరీక్ష చేసి, అది మ్యాచ్ అయితే మూలకణ మార్పిడి చేయొచ్చు. అప్పుడు రక్తమార్పిడి మరీ అంతగా అవసరం ఉండదు.

ఉచితంగా హెచ్ఎల్ఏ పరీక్ష థలసేమియా వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స చేయించడం కంటే దీనిపై అవగాహన పెంచుకోవడం చాలా అవసరం. ఇందుకోసం మేం ఇప్పటికే పలు అవగాహన శిబిరాలు, సదస్సులు నిర్వహిస్తున్నాం. అనేక మందికి ఉచితంగా పరీక్షలు కూడా చేస్తున్నాం. జర్మనీ ఫౌండేషన్ సాయంతో ఉచితంగా హెచ్ఎల్ఏ పరీక్షలు సైతం చేస్తున్నాం. దీనికి ఒక్కొక్కరికి దాదాపు రూ.15 వేలు అవుతుంది" అని డాక్టర్ సచిన్ జాదవ్ వివరించారు. థలసేమియా క్లినిక్ ను సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధాన వక్తలుగా డాక్టర్ సచిన్ జాదవ్ తో పాటు పీడియాట్రీ విభాగాధిపతి, సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రీషియన్ డాక్టర్ ఎస్. నరసింహారావు, కన్సల్టెంట్ పీడియాట్రీషియన్, పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్ డాక్టర్ కంచన్ ఎస్. చన్నావర్ ప్రసంగించారు. కార్యక్రమంలో కన్సల్టెంట్ పీడియాట్రీషియన్, నియోనాటాలజిస్టు డాక్టర్ ఆర్.వి. సౌజన్య, కన్సల్టెంట్ హెమటో ఆంకాలజిస్టు డాక్టర్ వై. నవ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా థలసేమియాపై అవగాహన కల్పించేందుకు కేసు స్టడీలతో కూడిన ఒక బుక్లెట్ ను ఆవిష్కరించారు.

## దేశానికి దశ దిశ చూపిన మహోన్నత వ్యక్తి భారతరత్న పండిట్ జవహర్ లాల్ నెహ్రూ : మిద్దెల జితేందర్



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :స్వతంత్ర సమరయోధుడు, భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి, భారత రత్నపండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్. ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ మాట్లాడుతూ 1923లో అఖిలభారత కాంగ్రెస్ సేవాదళ్ మొట్టమొదటి అధ్యక్షునిగా పనిచేస్తూ భారతదేశానికి దశాదిశా చూపిన నాయకుడు, స్వతంత్ర సమరయోధుడు పండిట్ జవహర్లాల్ నెహ్రూ అని కొనియాడా రు. భారతదేశంలో పంచవర్ష ప్రణాళిక ఏర్పాటు చేసి భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిన గొప్ప నాయకుడు అన్నారు.

దేశంలో బాక్రానంగల్ నుండి నాగార్జునసాగర్ వరకు అనేక ప్రాజెక్టులు నిర్మించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి జవహర్లాల్ నెహ్రూ కే దక్కుతుందన్నారు. పండిట్ జవహర్లాల్ నెహ్రూ ఆదర్శాలను వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తలు నాయకులు తమ సర్వశక్తులా పనిచేయడానికి ఎప్పుడు సిద్ధంగా ఉంటామన్నారు.

# శ్రీధర్ రెడ్డి హత్యపై సమగ్ర విచారణ జరిపించాలి

**బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఇటీవల హత్య కు గురైన బీ ఆర్ఎస్ నాయకులు శ్రీధర్ రెడ్డి హత్య పై సమగ్ర విచారణ జరిపించాలని బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డీజీపీ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...హత్య జరిగి నాలుగు రోజులు అవుతున్న ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రభుత్వ వైఫల్యంగా పేర్కొన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మీద ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని వెల్లడించారు.ఇప్పటి వరకు ఈ కేసులో ఎవ్వరిని అరెస్ట్ చెయ్యకపోవడం అనుమానాలకు తావిస్తుందని అన్నారు. ప్రధాన నిందితుడు జూపల్లి కృష్ణా రావు ఇంట్లో ఉండి ప్రెస్ మీట్ పెట్టాడు.ముఖ్యమంత్రి ఈ రాష్టానికి హెూమ్ మంత్రి గా వ్యవహరిస్తున్నాడని ధ్వజమెత్తాడు. శ్రీధర్ రెడ్డి హత్య కేసు పై ప్రత్యేక దర్యాప్తు సంస్థ చేత విచారణ జరిపించాలని డీజీపీ ని కోరారు. వారం రోజుల్లో ఈ కేసు లో పై చట్టపరమైన చర్యలు తీసుకోకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## టీజీఆర్టీసీ ఉద్యోగుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ





హైదరాబాద్, మేజర్న్యూస్: గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్లో భాగంగా సోమవారం హైదరాబాద్-2 డిపోలో ఆర్టీసీ ఉద్యోగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఏకాంబరి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగుల యొక్క ఆరోగ్యానికి సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆర్టీసీ ఉద్యోగులు వృత్తి నిర్వహణలో నిమగ్నమై ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించరాదని, తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో డిఎం కృష్ణమూర్తి, అసిస్టెంట్ మేనేజర్ ఉషశ్రీ, ఎంఈలు పాల్గొని ఆరోగ్యానికి సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను, పలు విషయాలను ఆర్టీసీ ఉద్యోగులకు సూచించారు.

## రాష్ట్ర అవతరణ వేడుకలకు కోదండ రామ్ ఆహ్వానించిన టిజెఎసి



ఆల్వాల్, మేజర్ న్యూస్ : తెలంగాణా రాష్ట్రఅవతారణ దశ మ వార్షికోత్సవ సభకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని తెలంగాణా జన సమితి అధ్యక్షులు ప్రొ. కోదండరాం ను మల్కాజ్గిరి జె. ఎ. సి.ప్రతినిధులు ఆహ్వానించారు. ఈ విషయమై ప్రొ. కోడండ రామ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం శాల్వాతో సన్మాణించిన జె. ఎ. సి. మల్కాజ్గిరి జిల్లా నాయకులు ఏడ్పుల దయాకర్, రెడ్డి పల్లి శ్రీనివాస్, పుట్నాలా కృష్ణ, గణేశలు జూన్ 2 న, బొల్లారం లో నిర్వహించే తెలంగాణా రాష్ట్రఅవతారణ దశమ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసే సభకు హాజరు కావాలసిందిగా కోరారు.




ప్రఖ్యాత కవి,పండితుడు శ్రీ చౌడూరి నరసింహారావు కులి "నందిపురస్కారం"తోబాటు"సాహిత్య కళా విభూషణ"లిబిరుదు ప్రదానం చేశారు.ప్రముఖ సాంస్కృతిక సంస్థ మెగా ఎంటర్ప్రైజెస్ నాలుగవ వార్షికోత్సవంలో వివిధ రంగాలకుచెందిన ప్రతిభావంతులకు ఐకాన్ అండ్ నంది పురస్కారాల ప్రధానోత్సవాలు అత్యంత వైభవంగా బిర్లా భాస్కర ఆడిటోరియంలో జరిగింది. ప్రఖ్యాత కవి, పండితుడు, , ఆధ్యాత్మికప్రవచనకర్త, చౌడూరి నరసింహారావును సాహిత్య రంగానికి గాను ఎంపిక చేసి వారికి"నంది పురస్కారాన్ని" మరియు "సాహిత్య కళా విభూషణ" బిరుదుతో ప్రశంసా పత్రము బహుకరించి ఘనంగా సత్కరించారు.: ముషీరాబాద్ / రవీంద్ర భారతి మేజర్ న్యూస్

## సివరేజ్ ఔట్ లెట్ అధికారులతో పరిశీలించిన కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్



కాప్రా, మేజర్ న్యూస్ : చర్లపల్లి డివిజన్ పరిధిలోని భరత్ నగర్ లో 25 మీటర్ల సివరేజ్ ఔట్ లేట్ పాక్షికంగా దెబ్బతినడంతో సోమవారం స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి యూజీడీ ఏఈ సందీప్, ఇంజనీరింగ్ ఏఈ కీర్తి ల ను త్వరితగతిన పనులను పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దానం నాగేందర్‌ను కలిసిన మురళీగౌడ్



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: పార్లమెంట్ ఎన్నికల్లో దానం నాగేందర్ విజయం సాధించడం ఖాయమని ఇందుకు తగిన సమీకరణాలతో దానం నాగేందర్‌కి వివరించినట్లు జుబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎంఎల్ఏ జి.మురళి గౌడ్ పేర్కొన్నారు. సోమవారం జుబ్లీహిల్స్‌లో మాట్లాడుతూ బిఆర్ఎస్ పై విరక్తి చెందిన ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నతరుణంలో దానం నాగేందర్ గెలుపు ఖాయమని, ఇందుకు వివిధ నియోజకవర్గాల సమీకరణలు అనంతరం అంచనాకు వచ్చామని మురళి గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ నింకలిసి వివిధ అంశాల గురించి మురళిగౌడ్ చర్చించారు.

# కొంపల్లిలో దాదూస్ అవుట్ లెట్స్ ప్రారంభం

హైదరాబాద్ మేజర్ న్యూస్ : సాంప్రదాయ మరియు సమకాలీన భారతీయ స్వీట్లు మరియు స్నాక్స్‌కు ప్రసిద్ధి చెందిన ప్రఖ్యాత బ్రాండ్ దాదూస్ తమ సరికొత్త అవుట్‌లెట్‌ను హైదరాబాద్‌లోని కొంపల్లిలో ప్రారంభించింది. ఈ తాజా అవుట్‌లెట్ వారి అతిపెద్ద అవుట్ లెట్స్ లో ఒకటిగా నిలవడమే కాకుండా నగరంలో వారి పదవ స్టోర్ గా నిలుస్తుంది, అన్ని రకాల ఉత్పత్తులను సౌకర్యవంతంగా ఒకే చోట ఇక్కడ అందించనున్నారు. ఈ కేంద్రం యొక్క ప్రధాన ఆకర్షణ ఈవెంట్‌లు మరియు సామాజిక కార్యక్రమాలను హోస్ట్ చేయడానికి ఆకట్టుకునే కన్వెన్షన్ స్పేస్ తో బాంక్వెట్స్ ను పరిచయం చేయడం. ఐదు అంతస్తుల భవనం మొత్తం పది వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో దాదుస్ స్వీట్స్ మరియు మసాలా రిపబ్లిక్ రెండింటినీ కలిగి ఉంటుంది. అవార్డు-గెలుచుకున్న రెస్టారెంట్ మసాలా రిపబ్లిక్. ఇది భవనం యొక్క మొదటి అంతస్తులో వుంది , నగరంలోని ఆహార ప్రియుల కోసం ప్రాధాన్యతా ఎంపికగా ఇది మారింది. దాని ప్రఖ్యాత ఆల్-వెజిటేరియన్ మెనూతో, వారు శాఖాహార భోజన ప్రియుల ప్రాధాన్యతలను తీర్చగల అనేక రకాల వంటకాలను అందిస్తారు. అసాధారణమైన ఆహారం మరియు డెజర్ట్‌లను అభినందిస్తున్న యువత , నగర వాసుల అభిరుచులను తీర్చడానికి ఇది రూపొందించబడింది. మసాలా రిపబ్లిక్‌లోని మెనూ లో ఫ్యూజన్ చాట్, మోడరన్ ఇండియన్, కాంటినెంటల్, చైనీస్ మరియు ఇతర రకాల శ్రేణి వంటకాలు అందుబాటులో ఉంటాయి . శాఖాహారం పట్ల రెస్టారెంట్ యొక్క అంకితభావం వారి ట్యాగ్‌లైన్, ది వెజిటేరియన్ లో ప్రతిబింబిస్తుంది. ఇక నుంచి కొంపల్లి నివాసితులు బొబ్బట్లు, బెల్లం అరిసెలు, పూతరేకులు, కాజు పాకం, అలాగే చెక్కలు, చెకోడీలు, ముర్రుక్కులు, సకినాలు మరియు దాదూస్ వద్ద మరిన్ని పదార్థాలు వంటి వివిధ రకాల నంకీన్‌లతో సహా దక్షిణ భారత స్వీట్‌ల ప్రత్యేక అవకాశాలతో సహా ప్రామాణికమైన మరియు నాణ్యమైన మిఠాయిలను తినవచ్చు. దాదూస్ భారతదేశ వ్యాప్తంగా మిఠాయ్ నుండి సాంప్రదాయ దక్షిణ భారత స్వీట్లు మరియు సావరీస్ వరకు అనేక రకాల విందులను అందిస్తుంది, బహుమతిగా ఇవ్వడానికి అనువైన ఆధునిక మిఠాయ్, టర్కిష్ డెలికేసీలు, డ్రై ఫ్రూట్స్, మోతీచూర్ జెలాటో మరియు రోజ్ ఖీర్ జెలాటో వంటి ఫ్యూజన్ ఫ్లేవర్‌లలో అధిక నాణ్యత గల జెలాటో మరియు బేకరీ వస్తువుల ఎంపిక ప్రాంగణంగా నిలుస్తుంది. మేడ్చల్‌లోని కొంపల్లిలోని కొత్త బ్రాంచ్ ఇప్పుడు వినియోగదారులకు మరిన్ని అవకాశాలను అందిస్తుంది. ఒక ప్రత్యేకమైన ఫీచర్ ఇంటరాక్టివ్ గిఫ్ట్ స్టేషన్ ఇక్కడ వుంది, కస్టమర్‌లు ఏ సందర్భానికైనా వ్యక్తిగతీకరించిన గిఫ్ట్ హ్యాంపర్‌లను ఇక్కడ సృష్టించవచ్చు. ఈ హాంపర్‌లు మరియు గిఫ్ట్ బాక్స్‌లు పూర్తిగా అనుకూలీకరించదగినవి మరియు కస్టమర్ కోసం అక్కడికక్కడే అసెంబుల్ చేయబడతాయి. ఈ సందర్భంగా దాదూస్ యజమాని రాజేష్ దాదు మాట్లాడుతూ, "హైదరాబాద్‌లోని కొంపల్లిలో మా సరికొత్త అవుట్‌లెట్‌ను ప్రారంభించడం పట్ల మేము చాలా సంతోషిస్తున్నాము. మేము ఈ కొత్త ప్రదేశం మరియు మా తాజా బాంక్వెట్ ప్లేస్ గురించి నమ్మకంగా ఉన్నాము . మేము ఇక్కడ నుండి గొప్ప విజయాన్ని ఆశిస్తున్నాము. మా బ్రాండ్ ఇటీవలి సంవత్సరాలలో వేగంగా విస్తరిస్తోంది . ఈ సంవత్సరం రాబోయే అత్యాధునిక ఫ్యాక్టరీ స్థాపనతో గణనీయమైన వృద్ధికి సిద్ధంగా ఉంది. ఈ కొత్త అవుట్‌లెట్ దాదుస్ గ్రూప్ మొత్తం పోర్ట్‌ఫోలియోను మెరుగుపరుస్తుంది. మేము సమీప భవిష్యత్తులో మరిన్ని శాఖలను ఆవిష్కరించడానికి ప్రణాళికలు కలిగి ఉన్నాము . నగరం యొక్క ఆతిథ్య పరిశ్రమలో ఒక ముద్ర వేయడానికి సిద్ధంగా ఉన్నాము..." అని అన్నారు మేనేజింగ్ పార్ట్‌నర్ . ముస్కాన్ దాదు మాట్లాడుతూ "మా కలెక్షన్ కు మరో అసాధారణమైన స్టోర్‌ని జోడించడం పట్ల మేము సంతోషిస్తున్నాము. ఎటువంటి సందేహం లేకుండా, మా తాజా సేవలు మా వినియోగదారులకు పూర్తి సంతృప్తిని అందిస్తాయి. సమీప భవిష్యత్తులో, విమానాశ్రయంలో మరో రెండు దుకాణాలు మరియు నగరంలో ఒకటి తెరవడానికి మేము ప్లాన్ చేస్తున్నాము. మా రాబోయే ఎగుమతి ప్రణాళికలతో మా మిథాయ్ హస్తకళ యొక్క గౌరవప్రదమైన సంప్రదాయాలు సరిహద్దులు దాటి వెళ్లేలా చూడడమే మా లక్ష్యం. మా ప్రధాన లక్ష్యం నాణ్యతలో శ్రేష్ఠతకు ప్రాధాన్యత ఇవ్వడం, కస్టమర్ అంచనాలను అధిగమించడం, వారిని మా సాంస్కృతిక పరిజ్ఞానంలో లీనమయ్యేలా చేయటం మరియు ప్రత్యేకమైన దాదూస్ స్ఫూర్తితో వేడుకలను మెరుగుపరచడం..." అని అన్నారు.






స్వాతంత్ర్య సమరయోధులు భారతదేశ మొదటి ప్రధానమంత్రి గౌరవనీయులు శ్రీ పండిత్ జవహర్ లాల్ నెహ్రూ గారి వర్ధంతిని పురస్కరించుకొని ఈరోజు గాంధీభవన్లో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీమతి పి విజయ రెడ్డి (కంటెస్టెడ్ ఎమ్మెల్యే మరియు ఇంచార్జ్ ఖైరతాబాద్ నియోజకవర్గం) కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎస్కే షరీఫ్ గారు, ఖైరతాబాద్ డిసిసి ఎస్టీ సెల్ అధ్యక్షులు ధనరాజ్ రాథోడ్ గారు, ఖైరతాబాద్ నియోజకవర్గ మైనార్టీ చైర్మన్ ముజఫర్ అలీ గారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఖైరతాబాద్,మేజర్ న్యూస్:



కాప్రా,మేజర్ న్యూస్.. మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీలో ని సమస్యలను ,ఖాళీ ప్లాట్ లో ఉన్న మినీ డంపింగ్‌ను సోమవారం స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ పరిశీలించారు. ఈసందర్భంగా ప్రభుదాస్ మాట్లాడుతూ కాలి ప్లాట్ లో భారీ మొత్తంలో చెత్త ఉండడం వల్ల స్థానిక ప్రజలకు ఇబ్బందికరంగాను, దుర్వాసనతో కూడిన వాతావరణం అనారోగ్యాలకు కారణంగా ఏర్పడే అవకాశం ఉందని ఆయన అన్నారు. వర్షాల కారణంగా కూడా పేరుకుపోయిన చెత్తనంత కూడా పూర్తిగా తొలగించే విధంగా అధికారులతో చర్చించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పాండాల నరసింహ గౌడ్ సెక్రెటరీ సంజయ్ నాయక్ ఆర్గనైజర్ సెక్రెటరీ రాజమల్లు మరియు కాలనీ పెద్దలు మహిళలు కాలనీవాసులు మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలకు గుర్తింపు.. డాక్టరేట్ పట్టా అందుకున్న వై.వి సుబ్బారావు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : సామాజిక సేవలో ఎప్పుడూ ముందుండే వై.వి సుబ్బారావు ప్రతి ఒక్కరికీ మానవ దృక్పథంలో తనవంతు సాకారం చేస్తూనే ఉంటారు. సోమవారం సామాజిక సేవలో డాక్టరేట్ పొందిన వై.వి సుబ్బారావును నిజాంపేట విలేజ్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. బిఎస్ఎన్ఎల్ సీనియర్ ఇంజనీర్ గా విధులు నిర్వహించి పదవి విరమణ పొంది సామాజిక సేవ చేయాలనే దృక్పథంతో అటువైపు అడుగులు వేస్తూ ఎంతోమందికి సేవ చేస్తూ ముందుకు సాగారు దీనిలో భాగంగా వారు చేసిన సామాజిక సేవగాను డాక్టరేట్ రావడం పట్ల నిజాంపేట్ వాసులు హర్షం వ్యక్తం చేశారు. నేడు నిర్వహించిన అభినందన సభలో వైబి సుబ్బారావును శాలువాతో ఘనంగా సత్కరించారు. అసోసియేషన్ సభ్యులు వేదమూర్తి, వెంకటసుబ్బయ్య, నాగేశ్వరరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమందికి సేవలం దిస్తున్న వైవి సుబ్బారావును ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఇలానే మరిన్ని సామాజిక సేవలు కొనసాగించాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు కుటుంబ సభ్యులతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.







## నేడు పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

నిజాంపేట్ మేజర్ న్యూస్ : విద్యుత్ తీగలకు అడ్డుగా వస్తున్న చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమంలో భాగంగా నేడు పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలబెడుతుందని విద్యుత్ శాఖ అధికారులు తెలియజేశారు. 11 కెవి వోల్వో ఫీడర్ లో నేడు ఉదయం 11 గంటల నుండి 12:30 గంటల వరకు రేణుక ఎల్లమ్మ కాలనీ, 11 కెవి కోకా కోల ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 1:30 నుండి మూడు గంటల వరకు కోకాకోలా ఇండస్ట్రియల్ ఏరియా, 11కేవీ శ్రీహోమ్స్ ఫీడర్ నందు 3-30 గంటల నుండి 5-00 గంటల వరకు కెనడి స్కూల్ ఏరియా, శ్రీహోమ్స్ కాలనీ ప్రాంతం, 11కేవీ మావిల్లాస్ ఫీడర్ లో హెచ్ఎండిఏ ఫ్లైఓవర్ వర్క్ కోసం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 02-00 వరకు మారుతి షోరూమ్, అర్బన్ రైస్ ఏరియాస్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని బాచుపల్లి ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు.

# విత్తన కొనుగోళ్లలో జాగ్రత్తలు అవసరం!

▸▸ నకిలీ విత్తనాలతో జాగ్రత్త ▸▸ ఆఫర్లను చూసి మోసపోవద్దు ▸▸ నాణ్యమైనవి ఎంపిక చేసుకుంటేనే మేలు ▸▸ రైతులకు వ్యవసాయ అధికారుల సూచనలు



మంచాల, మేజర్ న్యూస్ (మే 27) : వానాకాలం సాగుకు సన్నద్ధమవుతున్న రైతులు విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు తప్పనిసరి పాటించాలి. లేకపోతే మొదటికే మోసం వస్తుంది. ప్యాకెట్లపై ఆకర్షణీయమైన ఫోటోలు, తక్కువ ధరలు ఆఫర్లు చూసి మోసపోవద్దు. నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. విత్తనాల బెడద రైతులకు సవాల్‌గా మారింది. అసలు ఏదో, నకిలీ ఏదో గుర్తించలేని విధంగా విత్తనాలు మార్కెట్‌లోకి వస్తుండడంతో రైతులు నష్టపోతున్నారు. స్థానికంగా ప్రభుత్వ గుర్తింపు పొందిన దుకాణాల్లో మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.

★ తక్కువ ధరలు, ఆఫర్లు నమ్మొద్దు...

వర్షాలు పడితే చాలు రైతుల హడావిడి మొదలవుతుంది. రోహిణి కార్తె ప్రారంభ నేపథ్యంలో పలు విత్తన కంపెనీలు డీలర్లకు ఆఫర్లు ప్రకటిస్తాయి. ఆ ఆఫర్ల కోసం డీలర్లు రైతులకు విత్తనాలను అంటగడుతున్నారు. వారి మాటలు నమ్మి మోసపోవద్దు. చిన్న చిన్న జాగ్రత్తలు పాటిస్తే నకిలీ విత్తనాల బారిన పడకుండా ఉండవచ్చు.

★ రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు...

1. గుర్తింపు పొందిన దుకాణం నుంచి నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేస్తేనే అధిక దిగుబడులు సాధించి లాభాలు పొందే అవకాశం ఉంటుంది.

2. విత్తనాలు కొన్న అనంతరం దుకాణం నుంచి తప్పనిసరిగా రశీదు తీసుకోవాలి.

3. విత్తనాలు ఏ కంపెనీకి చెందినవో ప్యాకెట్‌పై ఉన్న లేబుల్, లాట్ నంబర్, రశీదుపై నమోదు చేసుకొని, భద్రపరుచుకోవాలి.

4. తొలుత విత్తనాలు మొలకెత్తే శాతాన్ని ప్యాకెట్‌పై చూసి కొనాలి.

★ విత్తనాలపై అవగాహన ఉండాలి

విత్తనాల కొనుగోళ్లపై రైతులు అవగాహన కలిగి ఉండాలి. కొన్ని ప్యాకెట్లలో ఉన్న విత్తనాలు ఎంత శాతం మొలకెత్తుతాయో చూసుకోవాలి. రశీదులు, ప్యాకెట్లను భద్రపరుచుకోవాలి. అనుమతి ఉన్న దుకాణాలలో విత్తనాలు కొనాలి. విత్తనాలు కొనుగోలు సమయంలో నాసిరకమా? కాదా? అనేది చూసుకోవాలి. రైతులకు విత్తన కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామ గ్రామాన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము.- జ్యోతిశ్రీ, మండల వ్యవసాయ అధికారి, మంచాల

## ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి

★ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు బొట్టు జానీ



మంచాల, మేజర్ న్యూస్ (మే 27) : అధికార యంత్రాంగం క్షేత్ర స్థాయిలో పర్యటించి గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల సమస్యలను పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు బొట్టు జానీ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని లోయపల్లి గ్రామంలో ఉపాధి కూలీలతో కలిసి గ్రామపంచాయతీ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనిచేసే ఉపాధి కూలీలకు మస్టర్లు, పే స్లిప్పులు ఇవ్వడం లేదని, దీని వల్ల వారికి ఎంత కూలీ పడుతుందో కూడా తెలుసుకునే అవకాశం లేకుండా పోయిందన్నారు. కూలీలకు పనిచేసే ప్రదేశాలలో తాగునీటితో పాటు నీడ తీరడానికి టెంటు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స వంటి కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. ఉపాధి హామీ పనిచేయడానికి పట్టా భూములు లేకపోతే, ప్రభుత్వ భూముల్లో పని కల్పించాలన్నారు. పని చేస్తున్న కూలీలకు రూ. 10 లక్షల ఇన్సూరెన్స్ ను వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిలివేరు రాజు, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు ఈరమళ్ల వెంకటయ్య , రవీందర్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## రమాబాయి అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే27) :బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం, హక్కుల కోసం తమ కుటుంబాన్ని త్యాగం చేసిన గొప్ప త్యాగమూర్తి రమాబాయిఅంబేద్కర్ అని డీసీసీ మాజీ అధ్యక్షుడు పడాల వెంకటస్వామి, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బ్యాగరి ప్రభాకర్, జిల్లా కార్యదర్శి మహేష్, చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్ అన్నారు.మాత రమాబాయ్ అంబేద్కర్ 89వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఆలిండియా అంబేద్కర్ యువజ సంఘం ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... మాత రమాబాయిఅంబేద్కర్ ఒక త్యాగం, ఒక పోరాటమని, ప్రతి మగాడి విజయం వెనకాల ఒక మహిళా ఉంటుందనేదానికి రమాబాయి జీవితం ఉదాహరణ అన్నారు. ఉన్నత చదువుల కోసం బాబా సాహెబ్ అంబేద్కర్ బరోడా మహారాజు సహకారంతో లండన్‌కు వెళితే పిడకలు అమ్మి కుటుంబంతో పాటు వచ్చిన డబ్బులు అంబేద్కర్ చదువులకు పంపేదని, రమబాయికి పుట్టిన ఐదు మంది సంతానంలో నలుగురు పిల్లలకు మందులకు డబ్బులు లేక చిన్నతనంలోనే అనారోగ్యంతో మరణిస్తే ఏమాత్రం అధైర్యపడలేదన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ కోసం జీవితకాల కష్టపడిందన్నారు. అంబేద్కర్ గొప్ప చదువులు చదవడానికి రమాబాయి కృషి గొప్పదన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే మనం స్వేచ్ఛగా బ్రతుకుతున్నామన్నారు. రమాబాయి అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఆలిండియా చేవెళ్ల మండల అధ్యక్షుడు మల్లెపల్లి శ్రీనివాస్, సీపీఐ నాయకులు సుధాకర్, సభ్యులు మల్లేష్ తదితరులు ఉన్నారు.

## ఓంనగర్ కాలనీలో సొంత నిధులతో రోడ్లకు మరమ్మతులు చేయించుకున్న కాలనీవాసులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 27) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఓంనగర్ కాలనీలో పాడైన రోడ్డును ఎవరూ పట్టించుకోకపోవడంతో ఆ కాలనీవాసులే బాగు చేసుకున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు చుట్టూ తిరిగినా వారు పట్టించుకోకపోవడంతో చేసేది లేక సొంత నిధులు వెచ్చించి రోడ్డుకు మరమ్మతులు చేసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు ఎం.నవీన్‌కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ.. వర్షాకాలం నేపథ్యంలో చినుకు పడితే రోడ్లన్నీ అడుగు లోతు గుంతలు ఏర్పడి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. సమస్య తీవ్ర స్థాయిలో ఉండటంతో ఈ విషయాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి ప్రయోజనం లేకపోవడంతో చేసేది లేక తమ కాలనీవాసులు, ద్వారకామయి కాలనీవాసులు సంయుక్తంగా సొంత నిధులు వేసుకొని రోడ్లపై మట్టిని పోయించి చదును చేయించుకున్నామని తెలిపారు. ఇకనైనా కార్పొరేషన్ అధికారులు నిద్రమత్తును వీడి తమ కాలనీలోని రోడ్లకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఓంనగర్ కాలనీవాసులు, ద్వారకామయి కాలనీవాసులు పాల్గొన్నారు.

## లేమూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు జక్కుల కృష్ణ ముదిరాజ్



కందుకూరు, మేజర్‌న్యూస్ (మే 27): మండల పరిధిలోని లేమూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీని ప్రకటించారు. శసోమవారం ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో9 మంది డైరెక్టర్లతో నూతన కమిటిని ప్రకటించారు. అధ్యక్షులుగా జక్కుల కృష్ణ ముదిరాజ్, కార్యదర్శి ఎల్ల రాజశేఖర్ ముదిరాజ్, కార్యవర్గ సభ్యులు బుట్టి సంజీవ, భాషమోని కిరణ్, ఎల్ల శివ ,యాస బాలకృష్ణ, భాషమోని శ్రీధర్, బుట్టికృష్ణ ముదిరాజ్ లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, మండల గౌరవ అధ్యక్షులు ఎల్ల బాబురావ్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ డిల్లీ గణేష్ ముదిరాజ్, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఎల్ల మహేందర్ ముదిరాజ్, డిల్లీ బాలకృష్ణ, ఎల్ల నారాయణ, భాషమోని యాదయ్య, బుట్టి నర్సింహ, డిల్లీ లక్ష్మయ్య, డిల్లీ రామకృష్ణ, డిల్లీ కేశవులు, ఎల్ల దేవేందర్, జక్కుల రాజు,కాల్వ శ్రీనాథ్, డిల్లీ రవి చంద్ర, భాషమోని భిక్షపతి, ఎల్ల రవిందర్, భాషమోని పాండు, ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మాడ్గుల నర్సరీని పరిశీలించిన జడ్పి సిఇఓ కృష్ణారెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ ( మే 27): మాడ్గుల మండల పరిషత్ కార్యాలయాన్ని సోమవారం రంగారెడ్డి జిల్లాపరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కృష్ణారెడ్డి సందర్శించారు. ఈసందర్భంగా మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఇంచార్జ్ ఎంపిడిఓ సరస్వతి, ఎంపిఓ వేణుల్లతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాడ్గుల గ్రామపంచాయతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నర్సరీని ఆయన పరిశీలించారు. వర్షాకాలం ఆరంభం నాటికి నర్సరీ మొక్కలు సిద్ధం చేసేలా చూడాలని అధికారులు, పంచాయతి కార్యదర్శికి సూచించారు. ఆయన వెంట ఇంచార్జ్ ఎంపిడిఓ, ఎంపిఓలతో పాటు పంచాయతి కార్యదర్శి జంగయ్య, సిబ్బంది ఉన్నారు.

## రాష్ట్ర పాడిపరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పార్టీ శ్రేణులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 27) : రాష్ట్ర పాడిపరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ జన్మదినం సందర్భంగా ఆయనకు పార్టీ శ్రేణులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన నివాసానికి తరలివెళ్లి ఆయనను శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించారు. పాడి పరిశ్రమ చైర్మెన్ హోదాలో జన్మదిన వేడుకలు చేసుకోవడంతో ఆయనకు శుభాకాంక్షలు తెలుపడానికి ప్రజలు, నాయకులు బారులు తీరారు.

## నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శ్రేణులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 27) : నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు ఆయన నివాసానికి తరలివెళ్లారు. అశోక్ యాదవ్ జన్మదినం సందర్భంగా స్థానిక నాయకుడు సతీష్‌కుమార్, జల్లి వెంకటేష్‌లు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ చైర్మెన్ కస్తూరి నరేందర్, శ్రీధర్, జ్ఞానేశ్వర్, కిరణ్, వినోద్, రాము తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను ఎంతో పకడ్బందిగా నిర్వహించాలి

## –జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃపదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను ఎంతో పకడ్బందిగా నిర్వహించాలని, పరీక్ష కేంద్రాలవద్ద 144 సెక్షన్‌ను అమలు చేసి,సమీపంలోని జిరాక్స్ సెంటర్‌లను మూసివేయించాలని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టరు హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. ఉదయం 9.30 గంటలనుంచి,మధ్యాహ్నం 12.30 గంటలవరకు పరీక్ష ప్రారంభం అవుతుందని అందుకు విద్యార్థులు పరీక్ష కేంద్రంలోకి ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని, పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్, ఏలక్ట్రానిక్ వస్తువులకు ఏలాంటి అనుమతి ఇవ్వరాదని ఆయన చెప్పారు. సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష ఏర్పాట్లపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్,3వ తేదినుంచి 13వ తేదివరకు ప్రతి రోజు ఉదయం 9.30 గంటలనుంచి మధ్యాహ్నం 12.30 గంటలవరకు నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలకు జిల్లానుంచి 12,186 మంది విద్యార్థులు పరీక్షకు హాజరువుతున్నారని, వీరికోసం 35 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని, పరీక్ష సమయంలో పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసి, పరీక్ష కేంద్రాలవద్ద 144 సెక్షన్‌ను విధించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో సానిటరి పనులు చేపట్టాలని, పరీక్ష కేంద్రాలవద్ద ఫస్ట్ ఏయిడ్ బాక్స్‌లను ఏర్పాటు చేసి, ఏ.ఎన్.ఎం.లను,ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో పరీక్ష సందర్భంగా నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని విద్యుత్ శాఖను,బాలికులకోసం ప్రత్యేకంగా పరీక్ష కేంద్రాల్లో టాయిలెట్లనుకూడ ఏర్పాటు చేయాలని,విద్యార్థులు పరీక్ష కేంద్రంకు సకాంలో చేరుకునేలా అదనంగా బస్సులను నడపాలని ఆర్టీసి అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రం గేట్‌వద్ద గుర్తింపు కార్డు, అడ్మిట్ కార్డులను పరిశీలించాలని, విద్యార్థుల పరీక్షలు సజావుగా జరిగేలా పకడ్బందిగా తగిన ఏర్పాట్లు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి,డి.సి.పి. ఎం. బాపూరావు, టి.జి.ఎస్.ఆర్టీసి డిప్యూటీ ఆర్.ఎం. కె.మహేష్‌కుమార్, డి.పి.ఆర్.ఓ. అబ్దుల్ కలీమ్, డి.ఎం.అండ్ హెచ్.ఓ. పి.ఓ. డా. సుధా మాధవి, విద్యుత్ ఏ.డి.ఈ. కె.ఎస్.ప్రధాన్, హెచ్.ఎం.డబ్ల్యు. ఎం.ఏ. నదీమ్, ఏగ్జామినేషన్ కో–ఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థలం యూఎల్‌సీ పరిధిలో ఉంది... ఎవ్వరికీ అధికారం లేదు : రెవెన్యూ శాఖ ఆర్ఐ కిరణ్ రాజ్



ఎర్రగడ్డ, మేజర్ న్యూస్. విజేత థీయోటర్ ఎదురుగా ఉన్న సారధీ సొసైటి సర్వేనంబర్ 128 పరిధిలో ఉన్న 400 గజాల వివాస్పద స్థలం పరిరక్షణకు రెవెన్యూ శాఖ చర్యలు ప్రారంభించింది. ఈ స్థలంపై ఆదివారం కొందరు మాదంటే మాదంటు చేసిన హంగామ, చేసుకున్న దాడులు పోలీసులను, రెవెన్యూ శాఖ అధికారులను ఉరుకులు పరుగులు పెటించింది. వివరాల్లోకి వెలితే 400 గజాల స్థలంలో 216 గజాలు 2017లో రేణుకా అను మహిళ వద్ద కొనడం జరిగింది, ఈ మేరకు నావద్ద పత్రాలు ఉన్నాయని అమీర్‌పేట్ కార్పొరేటర్ సరళ వాదిస్తుంటే ఇంకో ప్రక్క ఈ స్థలంకు సంబంధించిన పత్రాలు మా వద్ద ఉన్నాయంటు ఎర్రగడ్డకు చెందిన రాంచందర్ నాయక్, పర్శ రాంమోహన్ రావు వాదిస్తున్నారు. ఆదివారం కార్పొరేటర్ సరళ స్థలం వద్దకు వచ్చిన సమాచారం తెలుసుకున్న కొందరు ఆమే డ్రైవర్‌పై దాడికి దిగారు అడ్డుకోబోయిన సరళపై కూడ చేయిచేసుకున్నట్లు వారు తెలిపారు. సమాచారం తెలుకున్న ఎస్ఆర్‌నగర్ ఏసీపీ వెంకటరమణ బోరబండ ఇన్‌చార్జ్ ఇన్స్‌పెక్టర్ భూపాల్‌గౌడ్, ఎస్సై నాగుల్ మీర, రెవెన్యూ శాఖ ఆర్ఐ కిరణ్ రాజ్‌తో కలిసి వివాదంలో ఉన్న స్థలాన్ని సందర్శించి వివరాలను సేకరించారు. అర్బన్ సీలింగ్ ల్యాండ్ పరిధిలో ఉన్న ఈ స్థలంపై ప్రస్థుతం ఎవ్వరికి అధికారం లేదని తెలియజేస్తు ఈ ఘటనపై ఆర్ఐ కిరణ్ రాజ్ బోరబండ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అక్కడ పోలీసు పికటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు ఇరు వర్గాల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎన్‌చార్జ్ ఇన్స్‌పెక్టర్ భూపాల్ గౌడ్ తెలిపారు. స్థలం పరిరక్షణలో భాగంగా సోమవారం ఆర్ఐ కిరణ్ రాజ్ ఇక్కడ బోర్డు ఏర్పాటు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ బోర్డులు ఏర్పాటు చేయడం కొందరు తొలగించి హంగామ సృష్టించడం ఇక్కడ తరుచూ చూస్తున్నాము. ఈ స్థలం విషయంలో కార్యాలయానికి వచ్చిన వీరందరికి యూఎల్‌సీ పరిధిలో ఉన్న ప్రభుత్వ స్థలంపై ఎవ్వరికీ అధికారం ఉండదు, తమ వద్ద ఉన్న పత్రాలను సమర్పించి సంబంధిత శాఖ లేద కోర్టు ద్వార యూఎల్‌సీ క్లీయరెన్స్ తెచ్చుకోవాలని ఖైరతాబాద్ తహిసిల్దార్ ఎం.డి నహీముద్దీన్ వారికి సూచించారని ఆర్ఐ కిరణ్ రాజ్ తెలిపారు.

# స్వతంత్ర భారతదేశానికి తొలి ప్రధానిగా నెహ్రూ సేవలు అమోఘం : కొలన్ హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని, స్వతంత్ర భారతదేశానికి తొలి ప్రధానిగా సుధీర్ఘ కాలంపాటు నెహ్రూ చేసిన సేవలు అమోఘమని కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. సోమవారం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత దేశ తోలి ప్రధాన మంత్రి, ఆధునిక భారత నిర్మాత భారతరత్న జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని నెహ్రు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలసవాదుల దోపిడీకి గురైన భారతావని నేడు ఆర్థికంగా పరిపుష్టి సాధించిందంటే అందులో నెహ్రూ దార్శనికత, ముందుచూపే కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, ఎన్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, బాచుపల్లి కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంజీవ్ రెడ్డి, 21 వ డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ (లడ్డు), 24 డివిజన్ ఇంచార్జి మల్లికార్జున్, 125 డివిజన్ అధ్యక్షులు ఎండీ. లాయక్,డివిజన్ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రమేష్, మేడా శ్రీనివాస్, గఫ్ఫార్, శ్రీశైలం యాదవ్, మధుసూదన్ రెడ్డి, కలీం, అజయ్, ఖయ్యుమ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి నెహ్రూ సేవలు చిరస్మరణీయం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : దేశ తొట్ట తొలి ప్రధానిగా పండిట్ జవహర్లాల్ నెహ్రూ సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ అశోక్ కుమార్ గౌడ్ కొనియాడారు. సోమవారం మాజీ ప్రధాని నెహ్రూ వర్ధంతిని పురస్కరించుకొని అబిడ్స్ చౌరస్తాలోని విగ్రహానికి పలువురు నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పంచవర్ష ప్రణాళికల రూపకల్పనతో పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేశాడని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నాగార్జునసాగర్ వంటి బహులార్ధక ప్రాజెక్టుతో ప్రజల ఆకలిని తీర్చిన గొప్ప నాయకుడని చెప్పారు. ఉన్నత కుటుంబంలో పుట్టిన , గాంధీ అడుగుజాడల్లో నడుస్తూ స్వాతంత్ర సంగ్రామంలో పలుమార్లు జైలుకెళ్లిన మహనీయుడన్నారు. తన వారసులు దేశం కోసం ప్రాణత్యాగం చేసి దేశ రక్షణలో తమకు మించిన వారు లేరని నిరూపించారు అన్నారు. అమ్మ సోనియా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో ప్రజల దశాబ్దాల కలను నెరవేర్చి దేవతగా ప్రజల గుండెల్లో నిలిచిపోయిందని గుర్తు చేశారు. నెహ్రు చూపిన ఆశయాలు నేటి తరానికి ఆదర్శప్రాయం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి ఆర్ నరేందర్ నాయకులు శ్రీధర్ గౌడ్ సంజయ్ కుమార్ యాదవ్ చంద్ర కుమార్ యాదవ్ విజి పురుషోత్తం బద్రి నర్సింగ్ ఎండి జహంగీర్ ఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవం...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : రాంనగర్ డివిజన్ లో నగరంలో ప్రసిద్ధిగాంచిన కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవలా సందర్భంగా చిక్కడపల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠాగోపాల్ గారు, మరియు రాంనగర్ డివిజన్ కార్యదర్శి దామోదర్ రెడ్డి, మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్ దంపతులు, శంకర్ ముదిరాజ్, ముదిగొండ మురళి, కేశవపురం అరుణ్, ఎర్రం శేఖర్, కళ్యాణ్ నాయక్, జనార్ధన్, మాదేశి రాజేందర్, జ్ఞానేశ్వర్ గౌడ్, బలవంత రాజ్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
సబ్-ఎడిటర్స్ కావలెను
'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072